RNI No.APTEL/2011/38267

# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

సంపుటి : 16 సంచిక : 072 శనివారం 26-09-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

## కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

**ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

వరంగల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి వినతి పత్రాలు అందజేశారు. కాకతీయ యూనివర్సిటీకి పీఎం-ఉషా నిధుల మంజూరు, వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర నిధులు, వరంగల్‌లో నైలిట్ , సీఐటీడీ కేంద్రాల ఏర్పాటు, పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు అంశా లను ముఖ్యమంత్రికి.. ఎంపీ వివరించారు.కాకతీయ యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు పీఎం-ఉషా పథకం కింద ప్రతిపాదించిన నిధులను కేంద్రం నుంచి త్వరగా మంజూరు చేసి విడుదల య్యేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. విశ్వవిద్యాల యంలో విద్యా, పరిశోధన, మౌలిక వసతులను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, పరిశోధకులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు.వరంగల్ కోటలో పురావస్తు మ్యూజియం అభివృద్ధికి కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి రూ.10 కోట్లు మంజూరు చేయించేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రిని ఎంపీ కోరారు. 1991లో ఏర్పాటు చేసిన ప్రస్తుత మ్యూజియం భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త మ్యూజియం భవన నిర్మాణం 2023 మేలో పూర్తయినప్పటికీ కళాఖండాల తరలింపు, పరిరక్షణ, ప్రదర్శన వసతులు, భద్రత, వాతావరణ నియంత్రణ తదితర పనులు చేపట్టాల్సి ఉందని వివరించారు.

2026-- 31కు సంబంధించిన సవరిం చిన మ్యూజియం గ్రాంట్ పథకం మార్గదర్శకాలు వెలువడిన అనంతరం ప్రతిపాదన సమర్పించాల్సి ఉన్నందున, ఆ మేరకు కేంద్రంతో సమన్వయం చేయాలని కోరారు.వరంగల్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుతం హైదరా బాద్‌లో మాత్రమే ఉన్న ఈ సంస్థకు వరంగల్‌లో కేంద్రం ఏర్పాటు చేస్తే వరంగల్‌తో పాటు పరిసర జిల్లాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఏ ×, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ తదితర రంగాల్లో ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ, ధ్రువపత్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వరంగల్ లో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఇంజినీరింగ్,ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులు, నైపుణ్యం కలిగిన యువత, ఎంఎస్‌ఎంఈలకు ఇది ఉపయోగకరంగా ఉంటుం దని తెలిపారు. టూల్ అండ్ డై డిజైన్, సీఏడీ/సీఏఎం, సీఎన్‌సీ మిషనింగ్, మౌల్డ్ తయారీ, ప్రెసిషన్ ఇంజినీరింగ్, రోబో టిక్స్, ఆటోమేషన్, 3డీ ప్రింటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించడంతో పాటు స్థానిక పరిశ్రమలకు



సాంకేతిక సహకారం లభిస్తుందని వివరించారు.కేంద్ర ఎంఎస్‌ఎం ఈ శాఖతో సంప్రదించి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

వరంగల్‌లో ప్రస్తుతం ఉన్న పోస్టాఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం స్థానంలో పూర్తిస్థాయి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. 2017 మార్చి 29న ఏర్పాటు చేసిన పి ఓ పి ఎస్ కే ద్వారా ప్రాంత ప్రజలకు సేవలు అందుతున్నాయని, పాస్‌పోర్ట్ సేవలకు డిమాండ్ పెరుగు తోందని తెలిపారు. తత్కాల్ పాస్‌పోర్ట్ సేవల కోసం కరీంనగర్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుం డటంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.వరంగల్-హనుమకొండ-కాజీపేట త్రినగర ప్రాంతంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలకు ప్రయోజనం చేకూరేలా తగిన మౌలిక వసతులు, సిబ్బందితో పూర్తిస్థాయి పి ఎస్ కే ఏర్పాటు చేయాలని కేంద్ర విదేశాంగ శాఖతో మాట్లాడాలని ముఖ్య మంత్రిని ఎంపీ కోరారు. వరంగల్ ప్రాంత విద్యార్థులు, యువత, పరిశోధకులు, ప్రజలకు మెరుగైన విద్య, నైపుణ్య, సాంకేతిక, కేంద్ర ప్రభుత్వ సేవలు అందు బాటులోకి తీసుకురావడంతో పాటు కాకతీయుల చారిత్రక వారసత్వాన్ని పరిరక్షించే చర్యలకు కేంద్ర సహకారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున చొరవ చూపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. అలాగే వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో పాటు మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఆయా ప్రతిపాద నలపై సంబంధిత శాఖలతో చర్చించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ త్వరలోనే అవసరమైన చర్యలు తీసు కుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వెల్లడించారు.

## గంజాయి అమ్మేటోళ్లను పెంచి పోషిస్తున్న దాస్యం..

### నీకు పశ్చిమలో వాళ్లతోనే రాజకీయ భవిష్యత్తు శూన్యం.. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నేత.. విష్ణువర్ధన్ రెడ్డి

దుగ్గంపూడి రంజిత్ రెడ్డి నీ.. నోరు అదుపులో పెట్టుకో..
ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ..సహించేది లేదు..
నువ్వు ఆంధ్ర వాడివా... నేను ఆంధ్రనా.. పశ్చిమ ప్రజలందరికీ తెలుసు..
నువ్వు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి వి కాదు..గంజాయి రంజిత్ రెడ్డివి..
స్థాయిని మించి మాట్లాడితే పెద్దోడివి కావు.. సోయితో మాట్లాడు..గంజాయి తాగి మాట్లాడకు..
ప్రజా సమస్యల పరిష్కారం కోసమే..నేను పని చేస్తున్న.. ఎమ్మెల్యేకు అల్లుడిగా.. కాంగ్రెస్ పార్టీ నేతగా..
పేదల కోసం.. కార్మికుల కోసం పార్టీ శ్రేణుల కోసం.. నేను నిత్యం పనిచేస్తా... చేస్తూనే ఉంటా..
మాజీ ఎమ్మెల్యే దాస్యం. నువ్వు గంజాయి అమ్మేటోళ్ళ తో రాజకీయం చేస్తున్నావ్..
సొంత తమ్ముడికి, అన్న కొడుకుకి..రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశావు..
ఇప్పుడు..గంజాయి మొక్క లాంటి రంజిత్ రెడ్డి.. నీకు
రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తాడు గుర్తుపెట్టుకో.. దాస్యం..

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పశ్చిమ నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.. పశ్చిమ ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని కోల్పోతున్నారు.. తాను పుట్టిన వడ్డేపల్లిలోనే తనకు ఉనికి లేకుండా పోతుంది.. దీంతో దిక్కుతోచని స్థితిలో దాస్యం కొన్ని చిల్లర గ్యాంగులను తయారు చేసు కుంటూ విచ్చల విడిగా దాడులు చేయిస్తూ అధికార పక్ష నేతలపై తప్పుడు ఆరోపణలు.. విమర్శలు చేయిస్తున్నారని, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. ఒకసారి కార్పొరేటర్ గా.. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్.. పశ్చిమ నియోజక వర్గ ప్రజలకు దూరం అవుతున్నారని ఆయన ప్రత్యక్ష సాక్షి.. ప్రతినిధి సాయి ప్రదీప్ ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విష యాలు తెలిపారు. తన కుటుంబీకులకు సైతం తాను చేయూతనివ్వకపోగా, తాను పుట్టిన వడ్డేపల్లి ప్రాంత వాసు లకు సైతం చేయూతను అందించకపోవడం ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు అని తెలిపారు. పుట్టిన వడ్డేపల్లి ప్రాంత అభివృద్ధి పట్ల దాస్యం చిత్త శుద్ధి కనపరచలేదని.. అందుకే ఆ ప్రాంత వాసులంతా ఆయనకు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని అని తెలిపారు. నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నానని గొప్పలు చెప్పు కోవడమే తప్ప ప్రజలకు చేసింది శూన్యమని అందుకే ప్రజలు అతడిని చిత్తుగా ఓడించారని ఆయనా.. ఆయన ప్రవర్తనలో మార్పు రావడం లేదని, ఆయన తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడిగా గెలిచిన నాయిని రాజేందర్ రెడ్డి తన మూడేళ్ల కాలంలో ఇప్పటికే పశ్చిమ



నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం నిలుపారని, నిత్యం ప్రజల మధ్య తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చేం దుకు వస్తున్న ప్రజలు తనను కలిసి డివిజన్ల అభివృద్ధి పట్ల సమస్యలు చెప్తే స్పందించడం తప్పుగా భావిస్తూ తనను విమర్శించడం దాస్యం వర్గానికి తగదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రిని ఒప్పించి భారీగా నిధులు తెస్తూ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం నిలుపుతున్న ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి కి చేయూతనియడం ఒక కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎంతో సంతృప్తినిస్తుందని ఆయన తెలిపారు. తనను విమర్శించే వారికి తాను సమాధానం చెప్పనని, ప్రజలే రాబోయే రోజుల్లో ఆ పార్టీ నేతలకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి సభ స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్



**శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ**

ఈ నెల 30వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహి రంగ సభ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తో కలిసి సభ నిర్వహించే ప్రదే శాన్ని, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు హాజరయ్యే క్రమంలో పట్టణంలోకి ప్రవేశించే మార్గాలు, ట్రాఫిక్ నియం త్రణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ప్రత్యేకంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, చంద్రంపేట చౌరస్తా ప్రాంతాలను పరిశీలించి, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## మంథని కాకతీయ పాఠశాలలో ఘనంగా నమామి భారతం.. వందేమాతరం గేయాలపన..



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో విద్యా భారతి ఆధ్వర్యంలో నమామి భారతం.. వందేమాతరం గేయాలపన కాకతీయ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. శుక్రవారం ఉదయం 11 గంటలకు కాకతీయ పాఠశాలలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థుల విద్యార్థిని విద్యార్థులతో తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు మంథని పట్టణ సంఘ సేవకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూర్తి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. దేశభక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకతీయ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కాస్పాండెంట్ ప్రదీప్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శిశు మందిర్ సమితి కార్యదర్శి కనుకుంట్ల స్వామి, డైరెక్టర్ సి ఎస్ బోర్డు న్యూఢిల్లీ సభ్యుడు మేడగోని రాజమౌళి గౌడ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాలేశ్వరం మాజీ డైరెక్టర్ రామడుగు మారుతి సార్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లస్కర్ సింగారం దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రంజిత్ రెడ్డి వెంటనే క్షమాపణ లు చెప్పాలి..లేకుంటే గుణ పాఠం తప్పదని హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ దళిత సంఘాల నేతలు సోమయ్య.. అవినాష్

**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

లస్కర్ సింగారం ప్రాంతంలోని దళితులను ఉద్దేశించి బీఆర్ ఎస్ నాయకుడు దుగ్గంపూడి రంజిత్ రెడ్డి అనుచితంగా, అవమానకరంగా మాట్లాడారని ఆరోపిస్తూ సోమయ్య, అవినాష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. లష్కర్ సింగా రం దళితులను "తాగుబోతు లు" అంటూ వ్యాఖ్యలు చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు. దళిత సమాజా న్ని కించ పరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని,వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని లస్కర్ సింగారం దళితులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని సోమ య్య,అవినాష్ డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని రంజిత్ రెడ్డికి వారు సూచిం చారు.ప్రజా జీవితంలో ఉన్న నాయకులు అన్ని వర్గాల ప్రజల గౌరవాన్ని కాపాడేలా మాట్లా డాలని,వివాదాస్పద వ్యాఖ్య లతో సామాజిక వర్గాల మధ్య విభేదాలు పెంచవద్దని వారు కోరారు. మరోసారి ఈ విధంగా దళితులను కించ పరిచే విధంగా మాట్లాడితే రంజిత్ రెడ్డికి తగిన



గుణపాఠం చెప్తామని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎర్ర మహేం దర్,చల్ పూరి శ్యామ్, కల్లూరి పవన్,అనిల్, చందు, కిన్నెర రాజేష్, ఎండి కాసిం, యాసన్, కొడకండ్ల రాజేష్, చెరుకూరి శ్యామ్, ముత్యాల అరుణ్ కుమార్, ఎర్ర చందు, బాబా బాయ్, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తండ్రి దివంగత అమరేందర్ రెడ్డి 24వ వర్ధంతి.. హైదరాబాద్ నివాసంలో నివాళులు..

**ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి**

హనుమకొండ డిసిసి అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తండ్రి దివంగత ఇనగాల అమరేందర్ రెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని వారి నివాసం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 2002లో మరణించిన అమరేందర్ రెడ్డి స్మారకార్థం శుక్రవారం ఆయన స్వగృహంలో కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పిం చారు.



# పలు ప్రత్యేకతల సమాహారం "గైడ్" చిత్రరాజం

## సెప్టెంబర్ 26... దేవానంద్ జయంతి సందర్భంగా




హిందీ చలన చిత్ర రంగంలో తనదయిన ముద్ర వేసుకున్న అలనాటి మహా నటుడు దేవానంద్ ( సెప్టెంబర్ 26, 1923 – డిసెంబర్ 3, 2011). సుప్రసిద్ధ హిందీ సినీ నటుడు, నిర్మాత, దర్శకుడు దేవా నంద్ పేరు తీయగానే వెంటనే స్ఫురణకు వచ్చే చిత్రరాజం "గైడ్". ప్రఖ్యాత ఆంగ్ల భారత రచయిత మాల్గుడి డేస్ ఫేం అర్. కె. నారాయణ్ అద్భుత రచన గైడ్. ఈ చిత్రం పలు విశేషాల సమాహారం. అయితే ...దేవానంద్ నటించిన "హం దొనో", చిత్రం 1962 బెర్లిన్ చలన చిత్రోత్సవానికి, భారత దేశ అధికారిక చిత్రంగా ఎంపికకాగా, బెర్లిన్లో దేవానంద్ అమెరికా దర్శకుడు టాడ్ డేనియల్ ను కలిసే అవకాశం కలగడం, టాడ్, పెర్ల్ ఎస్ బక్ ఆహ్వానం పై అమెరికా వెళ్లి వారితో ఒప్పందం కుదుర్చుకుని, గైడ్ చిత్రంలో నటించటానికి అంగీకరించడం యాదృచ్ఛికంగా జరిగాయి. గైడ్ చిత్రానికి ఆంగ్ల చిత్రానికి టాడ్ డేనియల్ దర్శకత్వం వహించాగా, చిత్రానువాదం నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత పెర్ల్ ఎస్ బక్, టాడ్ డేనియల్ సంయుక్తంగా నిర్వహించారు. తొలుత ఆంగ్ల చిత్రాన్ని చిత్రీకరించారు. ఆ విడుదల కాగా, చిత్రానువాదం ఆశించిన స్థాయిలో లేక, ఆంగ్ల ప్రేక్షకులను చిత్రం ఆకట్టుకో వడంలో విఫలమయింది. గైడ్ చిత్రాన్ని హిందీలో తీద్దామని అనుకుని వహీదా రెహమాన్ ను నాయికగా ఉండాలని ముందు సత్యజిత్ రే, అనంతరం దేవానంద్ కోరారట. అయితే చిత్రం చిత్రీకరణ హక్కులను దేవానంద్ రచయిత ఆర్కె నారాయణ్ నుంచి ముందు పొందారు. అలా దేవానంద్, వహీదా కాంబినేషన్లో రూపు దిద్దుకున్న చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద విజయ దుందుభి మోగించింది. ఊహించని డబ్బును సమ కూర్చింది.

విజయ ఆనంద్ గైడ్ దర్శకత్వ బాధ్యత స్వీకరించాడు. ఆంగ్ల చిత్రానువాదం కాకుండా, భారతీయ ప్రేక్షకులకు నచ్చే విధంగా కొత్త చిత్రానువాదం తయారు చేశాడు. మనసును పూర్తిగా లగ్నం చేసి దర్శకత్వం వహించిన విజయ్ ఆనంద్ కృషి సఫలీకృతం కాగలిగింది. అచ్చంగా దేవానంద్, వహీదా రెహమాన్ ల నట జీవితంలో గైడ్ ఒక అణి ముత్యమే అయింది.

విజయానంద్ సందర్భోచిత చిత్రానువాదం, దర్శకత్వం, కథలో వైవిధ్యం, ఎస్.డి.బర్మన్ సంగీతం, వహీద నృత్యాలు, దేవానంద్ నటనా కౌశల్యం ప్రేక్షకుల మనో ఫల కాలపై చెరగని ముద్ర వేశాయి. ప్రేక్షకుల అనూహ్య ఆదరణ ద్వారా చిత్రం అనుకోని విధంగా కలెక్షన్లు సాధించింది. సంగీత దర్శకత్వం మినహా, మిగతా అన్ని శాఖలలోను ఫిల్మ్ ఫేర్ ఉత్తమ బహుమతులను 7 శాఖలలో గెల్చుకొని, అపూర్వ కళాఖండ చిత్రరాజమై నిలచింది. విదేశీ చిత్రాల కోవలో, ఆస్కార్ చిత్రోత్సవానికి భారత దేశ అధికార చిత్రంగా ఎంపికయ్యింది. టైమ్ మ్యాగజైన్ దాని ఉత్తమ బాలీవుడ్ క్లాసిక్స్ జాబితాలో 4 స్థానంలో ఉంది. విడుదలయిన 42 ఏళ్ల తర్వాత, 2007 లో కేన్స్ చిత్రోత్సవంలో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు. సుదీర్ఘ సమయానంతరం దూరదర్శన్ లో ఈ చిత్రం ప్రదర్శిత మైనపుడు చాలా మంది ఇళ్లలో టీవీలకే అంకితం అయినారంటే ఎంత గొప్పగా తీసారో స్పష్టం అవుతుంది.

"ఆజ్ ఫిర్ జీన్ కి తమన్నా హై"
"దిన్ ఢల్ జాయే",
"గాతా రహే మేరా దిల్"
"క్యా సే క్యా హో గయా",
"పియా తోస్ నైనా లాగే రే"
"తేరే మేరే సాప్నే", "వహన్ కౌన్ హై తేరా", "హి రామ్ హమారే రామ్‌చంద్ర" "అల్లాహ్ మేఘ్ దే పానీ దే" అన్ని పాటలూ ఆణిముత్యాలే. 1965 ఫిబ్రవరి 6 న సినిమా విడుదల కాగా, అంతకు ముందు ఢిల్లిలో ఈ చిత్రం ప్రివ్యూ ప్రదర్శనకు , ప్రధాన మంత్రి మినహాయించి భారత ప్రభుత్వ మంత్రులంతా చిత్రాన్ని ఆసాంతం, ఆసక్తిగా చూశారు. ఈ చిత్రం విడుదల అయినాక రచయిత ఆర్కె నారాయణ్ చూసి అసంతృప్తి వ్యక్తం చేశారట. డిస్ట్రిబ్యూటర్లు ఆసక్తి చూపక పోయినా, గైడ్ చిత్రం గురించి ముందే జరిగిన విస్తృత ప్రచారం వల్ల ప్రేక్షకుకు మళ్ళీ మళ్ళీ చూసి కలెక్షన్లు సాధించేలా చేశారు..


**సంగన భట్ల రామకృష్ణయ్య, ధర్మపురి**

# ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

## భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలచిన గణపతి నవరాత్రులు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

ప్రతి సంవత్సరం భాద్రపద మాసం శుక్లపక్షం చవితి రోజున ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు 9 ప్రజలపాటు ఘనంగా నిర్వహిస్తాడు. ఈ సంవత్సరం 9వ రోజు మంగళవారం ఏకాదశి తీపి ఉండడంతో నిమజ్జన కార్యక్రమాన్ని బుధ, గురువారాల వరకు కొనసాగించాడు. గణపతి బప్పా అనేక ప్రాంతాల్లో అనేక అవతారాలు ధరించారు. మంథనిలో 100 సంవత్సరాలకు పైగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఈ సంవత్సరం శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేద పాఠశాలలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తులను ఎంతో ఆకర్షించింది. శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు గట్టు నారాయణ గురుజీ సౌజన్యంతో సదన్ అధ్యక్షులు కర్నె హరిబాబు ఉత్సవ నిర్వహణ బాధ్యతలు ఘనంగా వేద పాఠశాల విద్యార్థులు బాచంపల్లి కౌండిన్య శర్మ, దేవల శివ అభినవ శర్మ, నిట్టూరి దేవి శ్రీ ప్రసాద్, సముద్రాల అభిరామ్ చార్యులు, వానమామలై శ్రీకృష్ణ సుమేదా చార్యులు, చిమిరాల శ్రీ నందనాచార్యులు, భాగవతుల వెంకట చైతన్య, కులహాల అశ్విన్చార్యులు వేద పండితులు వోజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రొత్తంగా సంప్రదాయ దుస్తుల్లో తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేద విద్యార్థుల సంరక్షణ చూస్తున్న న్యాయవాది అవధానుల పాపయ్య కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. చిన్న చిన్న వినాయకులను చెరువులలో నిమజ్జనం చేయగా మంథని తోపాటు ఇతర గ్రామాల నుండి వచ్చిన వినాయకులను గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.



శుక్రవారం తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వినాయకుని విశిష్టత వారు వివరిస్తూ ఆయా అవతారాల ద్వారా గణపతి బప్పా దేవతలను భయరహితులను చేసి, సమస్త ప్రజలకు తన ఆశీర్వాదాన్ని అందించారు. వాటినే ఆయన అవతారాలుగా పూజిస్తారు. ఏకదంతుడు, మహోదరుడు, వికటుడు, గజాననుడు, లంబోదరుడు, విఘ్నరాజుడు, ధూమ్ర వర్ణుడు అనే అవతారాలు ధరించారు శ్రీ విఘ్నేశ్వరుడు. అసురులు అంటే మన అంతఃకరణంలో ఉండే వికారాలే. మదం, మోహం, లోభం, క్రోధం, మమత్వం, అహంకారం మనలోని వికారాలు. సాధన ద్వారా మనిషి అంతఃకరణం పవిత్రమైనప్పుడు, భగవంతుడైన శ్రీ గణేశుని సాక్షాత్కారం మనకు లభిస్తుంది. బహుశా ఈ అవతారాలన్నింటి ప్రతీకాత్మక రూపం.

# పుట్టపాకలో పార్టీ కార్యకర్త తండ్రి చనిపోతే ఘనంగా నివాళులు అర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంథని సుమన్, తండ్రి రాయమల్లు మరణించగ విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శుక్రవారం వారి నివాసానికి చేరుకుని వారిపార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వాళ్ల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు వారి వెంట స్థానిక మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110వ జయంతిని ఘనంగా జరుపుకున్న మంథని పట్టణ బిజెపి



**టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్**

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బృందం శుక్రవారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ110.వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది సాధారణ కుటుంబంలో జన్మించి దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసి ఏకాత్మత మానవతావాదం ద్వారా భారతీయ ఆలోచన విధానానికి ప్రత్యేకమైన దిశను చూపించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఈనాటి మంథని యువత ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ వొజ్జలమురళీకృష్ణ సీనియర్ నాయకులు నార మల్ల కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ నాయకులు చంద్రయ్య , కోరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీల్లో ఎడ్లపల్లి మోడల్ స్కూల్ సత్తా

## అభినందించిన ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు

**మల్హర్, ప్రత్యక్ష సాక్షి**

మల్హర్‌రావు మండలం ఎడ్లపల్లి మోడల్ స్కూల్ అండ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో జరిగే పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. షాట్‌పుట్‌లో బండి గణేష్, కొడారి హిమజ, లాంగ్‌జంప్‌లో పుట్ట సంకీర్తన, 100 మీటర్ల పరుగులో పోలం నిత్య ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సీహెచ్. పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు అభినందించారు. క్రీడలకు శిక్షణ అందించిన ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు, కోచ్ హాట్కార్ రఘువీర్, మేనేజర్ లావుడ్యా సారయ్యలను అభినందించారు.




# అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతికి ఘన సన్మానం..



**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి పట్టణ గ్రామీణ ఆర్.ఎం.పి పి.ఎం.పి అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో వైద్యుడు మిత్రుడు గాజుల శంకర్, కుమార్తె గాజుల పద్మావతి, ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు పొందిన సందర్భంగా శుక్రవారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం తరపున అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి పత్రాన్ని అందించి అభినందనలు తెలిపారు. గ్రామీణ వైద్యులు, ఆర్ యం పిపి ఎం పి కుటుంబాల నుంచి కూడా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో వైద్య వృత్తిలోకి రావాలని వారు ఆకాంక్షించారు.

కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన గాజుల పద్మావతి విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని అనుభవ వైద్యుల సంఘం నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గోనే గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, గౌరవ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గోనే శ్రీనివాస్, గోనే సత్యం, వేముల నరసయ్య, అయిల్లా లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, నర్సింగ్ రోజు తిరుపతి, రాయమల్లు, మల్లేష్, వైద్యులు పాల్గొన్నారు. గాజుల పద్మావతి కి మందమర్రి పట్టణ గ్రామీణ అనుభవ వైద్యుల సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలు.

# అన్నదానం చేసిన భక్తునికి సన్మానం చేసిన శ్రీ లక్ష్మీ గణేష్ మండలి బృందం..

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి శ్రీ లక్ష్మీ గణేష్ మండలి పటేల్ కాలనీలో శ్రీ లక్ష్మీ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి గత మూడు సంవత్సరాలుగా సహకరిస్తున్న అన్నదాతగా నిలిచినటువంటి బోయపల్లి గ్రామానికి చెందిన నాయిని చందు పటేల్, శుక్రవారం కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న చందు కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆ గణేశుడు ఆ కుటుంబానికి మంచి ప్రసాదించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మిట్ట లక్ష్మణ్ పటేల్,గాండ్ల రవి, కాసర్ల రమేష్, రేవెల్లి రాజయ్య, కత్తర్ల తిరుపతి, పాల్గొన్నారు.



# వియత్నాం విద్యా పర్యటనకు మంథని గణిత ఉపాధ్యాయుడు

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు గీట్ల భారత్‌రెడ్డి వియత్నాం విద్యా పర్యటనకు ఎంపిక కావడం మంథని ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. విద్యారంగంలో విశేషంగా సేవలందిస్తూ, విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న భారత్‌రెడ్డిని విద్యా పర్యటనకు ఎంపిక చేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యా రంగంలో ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఆయనకు గతంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలోనూ స్థానం లభించింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, మంథని మండలంలో గణిత ఉపాధ్యాయుడిగా ఆయన పనిచేస్తున్నట్లు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక జాబితాలో నమోదైంది. వియత్నాం విద్యా పర్యటన ద్వారా అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభ్యసన విధానాలను పరిశీలించే అవకాశం లభించనుంది. ఈ పర్యటన ద్వారా పొందే అనుభవాలను భవిష్యత్తులో విద్యార్థుల బోధనలో ఉపయోగించేందుకు అవకాశం ఉంటుందని విద్యాభిమానులు పేర్కొంటున్నారు. మంథని ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయుడు అంతర్జాతీయ విద్యా పర్యటనకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# పారఖ్ పరీక్షకు పకడ్బందీగా సిద్ధం కావాలి

## ప్రతి సబ్జెక్టు, సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

పారఖ్ పరీక్షను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఇప్పటి నుంచే పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ ఎండీ షేక్ అంజద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంథని మండలంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై పాఠశాలల్లో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, రెమిడీయేషన్ కార్యక్రమం, 2027లో నిర్వహించనున్న పారఖ్ పరీక్షకు సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను మరింతగా పెంపొందించేందుకు బోధనలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని ప్రతి సామర్థ్యాన్ని గుర్తించి, విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన కొనసాగించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రెమిడీయేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ఎంతవరకు అర్థం చేసుకున్నారో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన చోట అదనపు బోధన అందించాలని సూచించారు. దేశవ్యాప్తంగా నిర్వహించే విద్యా సర్వేలో పెద్దపల్లి జిల్లా టాప్--50లో నిలిచేలా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు బోధించే విషయంలో ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛ ఉందని, తమ జ్ఞానం, అనుభవాన్ని ఉపయోగించి బోధనా పద్ధతులను మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను కేవలం



పుస్తకాలకే పరిమితం చేయకుండా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఉదాహరణలు, కార్యకలాపాల ద్వారా బోధించాలని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అందించే సేవ ఎంతో కీలకమని ఎండీ షేక్ అంజద్ పేర్కొన్నారు. బోధనలో ఉపాధ్యాయులు ఎలాంటి ఒత్తిడికి గురికావాల్సిన అవసరం లేదని, విద్యార్థుల అభ్యసనలో నాణ్యత పెంచడంపైనే ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధ్యాయులకు అవసరమైన సహాయ సహకారాలు, ప్రోత్సాహం అందిస్తూ జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొని పారఖ్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయడం, రెమిడీయేషన్ కార్యక్రమం అమలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుపై చర్చించారు.

# టమాటాలను అసలు రోజుకు ఎన్ని తినాలి..?



టమాటాలను మనం మన రోజువారి ఆహారంలో భాగంగా వాడుతూనే ఉంటాం. టమాటాలను పలు రకాల కూరల్లో వేస్తుంటారు. ఇతర కూరగాయలతో కలిపి వండుతారు. టమాటాలను అన్ని రకాలుగా వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటారు. వృక్షశాస్త్రం ప్రకారం చెప్పాలంటే వాస్తవానికి టమాటా ఒక కూరగాయ కాదు, పండు. కానీ దీన్ని కూరగాయ గానే ఉపయోగిస్తున్నారు. టమాటాల్లో అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. టమాటాల్లో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. దీని వల్లే టమాటాలు చూడచక్కని ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ వల్ల మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ ప్రభావం తగ్గుతుంది. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది.

గుండె ఆరోగ్యానికి..: లైకోపీన్ వల్ల పలు రకాల క్యాన్సర్లను రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. లైకోపీన్‌తోపాటు టమాటాల్లో పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవన్నీ కలసి గుండె ఆరోగ్యం కోసం పనిచేస్తాయి. పొటాషియం వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. లైకోపీన్ ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. టమాటాల్లో విటమిన్లు సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. చర్మంఆరోగ్యంగా ఉండేలాచేస్తాయి. టమాటాల్లో ఉండే విటమిన్ కె ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం జరగకుండా రక్షిస్తుంది. రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది.

ఉడకబెట్టి తింటే..?: టమాటాల్లో ఉండే లైకోపీన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాల బారి నుంచి రక్షిస్తాయి. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. సూర్యకాంతిలోనూ చర్మం కందిపోకుండా చూసుకోవచ్చు. ఇక టమాటాలను తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయని చాలా మందికి తెలుసు. కానీ వీటిని రోజుకు ఎంత మోతాదులో తినాలి అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. టమాటాల్లో లైకోపీన్ అధికంగా ఉంటుందని, ఇది మనకు ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలుసు. అయితే లైకోపీన్ మనకు అధిక మోతాదులో లభించాలంటే టమాటాలను ఎల్లప్పుడూ ఉడికించే తినాలి. పచ్చిగా ఉండే టమాటాల్లో లైకోపీన్ తక్కువగా ఉంటుంది. కనుక లైకోపీన్ ఎక్కువగా కావాలనుకునే వారు టమాటాలను ఉడకబెట్టి తింటే మంచిది.


పచ్చిగా తింటే..?: టమాటాల్లో ఉండే లైకోపీన్ ఎక్కువగా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక టమాటాలను ఎప్పుడు తిన్నా కొవ్వు పదార్థాలతో తింటే మేలు జరుగుతుంది. ఆలివ్ ఆయిల్, అవకాడో, చేపలు, నెయ్యి, గింజలు, విత్తనాలు వంటి వాటితో కలిపి తింటే లైకోపీన్‌ను శరీరం ఎక్కువగా శోషించుకుంటుంది. అయితే పచ్చి టమాటాలను తినడం వల్ల కూడా లాభాలు ఉన్నాయి. పచ్చి టమాటాలను తింటే విటమిన్ సి ని అధికంగా పొందవచ్చు. టమాటాలను ఉడికిస్తే విటమిన్ సి ని కోల్పోతాము. కానీ లైకోపీన్ ఎక్కువగా లభిస్తుంది. కనుక విటమిన్ సి కావాలంటే టమాటాలను పచ్చిగానే తినాలి. అదే లైకోపీన్ కావాలంటే ఉడకబెట్టి తినాలి. కొందరు రెండు రకాల టమాటాలను కలిపి తింటారు. దీంతో రెండు పోషకాలను ఒకేసారి పొందవచ్చు. టమాటాలను రోజుకు 2 లేదా 3 కు మించి తినకూడదు. కూరల్లో వేసినా, ఉడికించి లేదా పచ్చిగా తిన్నా 3 టమాటాలకు మించి తినకూడదు. ఇలా టమాటాలను తింటుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## నడకతో క్యాన్సర్ దూరం!



రోజువారీ నడక, ఇంటి పనులు లాంటి తేలికపాటి కార్యకలాపాలు కూడా శరీరానికి మంచి వ్యాయామంగా పరిగణించవచ్చని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. ఈ సాధారణ పనులే క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని అధ్యయనకారులు వెల్లడించారు. భారీ కసరత్తుల కన్నా రోజూ వేసే అడుగుల సంఖ్య, చురుకుగా ఉండటమే క్యాన్సర్ నివారణలో చాలా కీలకమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కఠినమైన వ్యాయామాలు చేయకపోయినా, రోజువారీ సాధారణ కదలికలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నది. ఆక్స్‌ఫర్డ్ సెంటర్ ఫర్ ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్ నిర్వహించిన ఈ అధ్యయనంలో రోజుకు 5,000 అడుగులు నడిచే వారితో పోలిస్తే 7,000 అడుగులు నడిచే వారిలో క్యాన్సర్ ప్రమాదం11% తగ్గిందని తేలింది. 9,000అడుగులు నడిచే వారిలో ఈ ప్రమాదం 16% వరకు తగ్గిందట. 'సాధారణ నడక, ఇంటి పనులు, తేలికపాటి వ్యాయామాలు లాంటివి చేస్తూ రోజూ చురుకుగా ఉండటమే ముఖ్యం' అని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి, రోజూ చురుకుగా ఉండండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. నడకను దినచర్యలో భాగం చేసుకోండి!

## ఇలా కాపాడుకోండి



సాధారణంగానే మహిళల్లో పోషకాహర లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అది ఎప్పుడూ వివిధరకాల సమస్యలకు కారణమవుతూనే ఉంటుంది. పోషకాల్లో ఒక్కో విటమిన్ ఒక్కో అవయవానికి మేలు చేస్తుంది. అందువల్ల అన్ని పోషకాలు మనిషికి అవసరమే. దాంట్లో విటమిన్-డి అనేది ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. విటమిన్-డి లోపిస్తే ఎముకలు బలహీనపడి 'ఆస్టియోమలాషియా' సమస్య వస్తుంది. అంతేకాదు, ఇది ఇలాగే కొనసాగితే దీర్ఘకాలంలో ఆస్టియోపొరోసిస్ సమస్యకు దారితీసి.. ఎముకలు గుల్లబారుతాయి. చిన్న గాయం కావడంతోనే విరిగిపోతుంటాయి. ఈ సమస్యలు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, విటమిన్-డి లోపం వల్ల మహిళల్లో తీవ్రమైన సమస్యలు వస్తాయట. నడి వయసు దాటిన మహిళల్లో మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజన్ హార్మోన్ తక్కువగా ఉంటుంది. ఫలితంగా ఎముకలు పటుత్వం కోల్పోతూ ఉంటాయి. ఇదే కాకుండా జీవనశైలిలో మార్పుల వల్ల కూడా మహిళల్లో విటమిన్-డి లోపిస్తుంది. ఫలితంగా అలసట, కండరాల బలహీనత, ఎముకల్లో నొప్పి (ముఖ్యంగా నడుము, కాళ్లు), డిప్రెషన్, రోగనిరోధక శక్తి తగ్గి తరచూ జలుబు, జ్వరం రావడం, జుట్టు రాలడం, గాయాలు త్వరగా తగ్గకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. విటమిన్-డి లోపించకూడదు అంటే.. ప్రతిరోజూ ఉదయం కొంతసేపు శరీరానికి సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. రోజూ కాకపోయినా రెండు రోజులకు ఒకసారి 15-30 నిమిషాలు సూర్యోదయం వేళ ఎండలో కూర్చుంటే మంచిది. అలాగే తినే ఆహారంలో విటమిన్-డి ఉండే ఫ్యాటీ ఫిష్ (సాల్మన్), గుడ్డు పచ్చసొన, ఫోర్టిఫైడ్ పాలు, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. యూవీ కిరణాలు పడేచోట సాగు చేసిన పుట్టగొడుగుల్లో కూడా విటమిన్-డి ఉంటుంది. వీటితో పాటు 50 ఏళ్లు దాటిన మహిళలు వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్లు తీసుకోవాలి. వీటితో పాటు క్యాల్షియం పుష్కలంగా ఉండే ఆహారం తీసుకుంటూ, బరువులతో కూడిన వ్యాయామం చేయడం ద్వారా విటమిన్-డి లోపాన్ని ఎదుర్కోవచ్చు.

# దంత చికిత్సలో 'పారదర్శక' పద్ధతి

అందమైన చిరునవ్వుకు క్లియర్ అలైన్‌నర్స్ అనే ఆధునిక విధానం అందుబాటులోకి వచ్చింది. దంతాల అమరికను సరిచేయడానికి ఉపయోగించే పారదర్శకమైన, కనిపించని చికిత్సే ఇది. వీటినే 'క్లియర్ బ్రేసెస్' లేదా 'ఇన్విజిబుల్ బ్రేసెస్' అని కూడా పిలుస్తుంటారు. ఇవి దంతాలపై అమర్చినా కూడా పెద్దగా కనిపించవు. తెలుగులో వీటిని 'పారదర్శక దంత అమరికలు' అని అంటుంటారు.

ఎత్తు, వంకర పళ్లను సరిచేయడానికి ఆర్థోడాంటిక్ క్లిప్ల ద్వారా సరిచేయడం మనందరికీ తెలిసిన విషయమే. అలా క్లిప్ ట్రీట్మెంట్ ద్వారా సమస్య తీవ్రతను బట్టి ఏడాది నుంచి రెండేళ్ల వరకూ ఈ వైద్య విధానం సాగుతుంది. ఆ క్లిప్పుకు అలవాటు పడాలి. వైద్యం పూర్తయ్యే వరకూ వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. కొన్ని ఆహార నియమాలు పాటించాలి. వాటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. నోటిలో అమర్చిన క్లిప్పులు, వాటికి సంబంధించిన వైర్లు, రబ్బర్ బ్యాండ్లు వంటి అనేక పదార్థాల వల్ల ఈ చికిత్స కొంత చికాకు కలిగిస్తుంటుంది. మాట్లాడినా, నవ్వినా, నోటిలోని ఈ క్లిప్పులు బయటికి కనిపిస్తాయి. ఇత్యాది కారణాల వల్ల ఈ ట్రీట్మెంట్ చేయించుకోవటానికి కొంత మంది మొగ్గు చూపడం లేదు. అలాంటి వారికి ఈ క్లియర్ అలైన్‌నర్స్ పద్ధతి అందుబాటులో ఉంది.




క్లియర్ అలైన్‌నర్స్: క్లియర్ అలైన్‌నర్స్ అనేది అత్యంత సౌకర్యవంతమైన, నోట్లో క్లిప్పులు కనబడని ఒక నవీన దంత వైద్య విధానం. నోట్లో పూర్తిగా కలిసిపోయి బయటకు కనిపించవు. తయారు చేయడానికి ఆధునిక 3డి ఇంట్రా ఓరల్ స్కాన్ విధానాన్ని ఉపయోగిస్తారు. ఆలా స్కాన్ చేయగా పళ్ళ 3డి నమూనా తయారయిపోతుంది. ఎంపిక చేసుకున్న నమూనా ఆధారంగా పళ్ల వరుసను సరిచేసి అమర్చుతారు. ఈ అలైన్‌నర్స్‌ను రోగులు వారంతట వారే రోజూ తీసేయొచ్చు. మళ్లీ పెట్టుకోవచ్చు. అలా ఇవి వారానికి ఒకసారి మార్చుకోవాలి. అలా కొన్ని వారాలు వీటిని క్రమ పద్ధతిలో ధరించడం ద్వారా పళ్ళ వరస మెరుగుపడే అవకాశం ఉంటుంది. కొన్ని ముఖ్యమైన సందర్భాల్లో అవసరమైతే తాత్కాలికంగా కొన్ని గంటల పాటు వీటిని తీసివేసే వెసులుబాటు కూడా ఉంది.

సౌకర్యవంతంగా ట్రీట్మెంట్: పాత విధానంలో వైర్లు, క్లిప్పులు నోట్లో అమర్చడం వాళ్ళ నోరు మొత్తం నిండిపోయిన అనుభూతి కల్గుతుంది. వీటిని నెలకు ఒక సారి బిగించాలి. అలాగే వైర్లను కూడా మార్చాలి. అందుకోసం నెలకు ఒకసారి ఆర్థోడాంటిస్ట్‌ని వద్దకు వెళ్లాల్సి వస్తుంది. ఈ వైర్లు, క్లిప్ప్లు, తరచూ బిగించడం వల్ల అవి నోట్లో గుచ్చుకుని తాత్కాలికంగా చిన్న అల్సర్లు తయారయ్యే ప్రమాదం ఉంది. తద్వారా నొప్పి, మంట వంటి సమస్యలతో తాత్కాలికంగా బాధ పడాల్సి వచ్చేది. క్లియర్ అలైన్‌నర్స్ విధానంతో దంత వైద్యం సౌకర్యవంతంగా మారిపోయింది. క్లిప్ప్లు, వైర్లు లేకపోవడం వల్ల పెదాలు, బుగ్గల లోపలి భాగాల్లో వైర్లు గుచ్చుకోవడం తగ్గి, హాయిగా ఏ నొప్పి లేకుండా వైద్యం పూర్తయిపోతుంది. పళ్ళు కూడా చాలా సూక్ష్మంగా, అనుకున్న విధంగా ప్రణాళిక ప్రకారం కదిలి అందంగా తయారవుతాయి. నోట్లో కలిసి పోవడం వల్ల ఈ వైద్యం చేయించుకుంటున్నట్టు ఎవరికీ తెలియదు. యువతీయువకులు, వృత్తి రీత్యా నలుగురితో సంభాషణలు చేసేవారికి చాలా ఉపయోగం.

క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం: క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా అన్ని రకాల పళ్ళ ఎత్తు, వంకర, పళ్ళ మధ్యలో సందులు, పళ్ళు దవడ ఎముకలో ఉండిపోయి బయటకు (అనగా నోటిలోకి) రానివి, దవడ ఎత్తు వల్ల పళ్ళ ఎత్తు వంటి క్లిష్టమైన సమస్యలు కూడా సరిచేయగలిగేంత ఆధునిక పరిజ్ఞానం ఇప్పుడు అందుబాటులో ఉంది. అలైయినర్లతో అనుసంధానమయ్యే మినీ ఇంప్లాంట్లు కూడా ఇప్పుడు అందుబాటులోకి వచ్చేశాయి. చిన్న పిల్లలకు కూడా ఉపయోగించదగ్గ ఆధునిక పరిజ్ఞానం, ఇప్పుడు అంటుబాటులో ఉంది. ఆర్థోడాంటిక్ వైద్య ప్రక్రియలన్నీ ఇప్పుడు అలైన్‌నర్స్ విధానం ద్వారా చేయగలిగేటట్టు పరిజ్ఞానం రూపాంతరం చెందింది.

క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా ఆధునిక పరిజ్ఞానంతో , పేషెంటుకు అత్యంత సుఖంగా, సౌకర్యంగా, ఉండటం వల్ల ఈ విప్లవాత్మకమైన పద్ధతి ఆర్థోడాంటిక్ దంత వైద్యాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇంతకు మునుపు పళ్ళు ఎత్తుగా ఉండి, వాటిని క్లిప్ ట్రీట్మెంట్ ద్వారా సరిచేయుంచుకోవడానికి సంకోచించే వారికి క్లియర్ అలైన్‌నర్స్ విధానం ద్వారా సరిచేయించుకోవచ్చు.





## సపోటాతో ఆరోగ్య ప్రయోజనాలు

ఈకాలంలో దొరికే పండ్లలో సపోటా ఒకటి. ఎంతో తియ్యగా ఉండే సపోటాల్లో ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని వైద్యులు అంటున్నారు. నీరు శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ చెమట పట్టేవారు వీటిని తీసుకుంటే నీరసం తగ్గి శక్తి పొందుతారు. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎముకలను బలపరిచే కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ కూడా సపోటాలో పుష్కలంగా ఉన్నాయి. దాంతో రక్తహీనత తగ్గుతుంది. సపోటాల్లో ఉన్న ఫోలేట్స్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, కాపర్, ఫాస్పరస్, సెలెనియం ఎముకలను దృఢంగా చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్ ఎ, బి, ఇ చర్మ ఛాయను మెరుగుపరుస్తాయి. విటమిన్ ఎ ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ నుంచి రక్షిస్తుంది. కంటి చూపు మెరుగుపడేలా చేస్తుంది. సపోటాలో డైటరీ ఫైబర్ ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వీటిలో సుక్రోజ్ ఎక్కువ. బరువు తాగ్గాలనుకునే వారు వీటిని తీసుకుంటే మంచిది. వీటిని తిన్న వెంటనే శరీరానికి అధికశక్తి అందుతుంది. అధిక వేడి వల్ల అలిసిపోయిన వారు సపోటా జ్యూస్ తాగితే వెంటనే శక్తి వస్తుంది. సపోటాల్లోని మెగ్నీషియం రక్త నాళాల్ని చురుగ్గా చేస్తుంది. అలాగే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

# ఫంగల్ ఇన్ఫెక్షన్లు రాకుండా..

వర్షాకాలంలో ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు చాలామందిని ఇబ్బంది పెడుతుంటాయి. ఒకసారి వచ్చాయంటే ఓ పట్టాన వదిలిపోవు. చాలా అసౌకర్యాన్ని కలిగిస్తాయి. వచ్చాక జాగ్రత్తలు తీసుకోవడం కంటే రాకుండా జాగ్రత్త పడటం ముఖ్యం. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా సౌకర్యవంతంగా, ఆరోగ్యంగా ఉండేందుకు ఈ చిట్కాలు పాటించాలి.

**వ్యక్తిగత పరిశుభ్రత:** క్రమం తప్పకుండా స్నానం చేయాలి. తరచుగా చేతులు కడుక్కోవాలి. ప్రతిరోజూ ఉతికిన బట్టలే వేసుకోవాలి. పాదాలను శుభ్రంగా, పొడిగా ఉంచడం చాలా ముఖ్యం. పాదాలు సౌకర్యవంతంగా ఉండేలాబూట్లకు బదులుగా చెప్పులు లేదా ఓపెన్-టోడ్ బూట్లు ధరించడం మేలు. అలాగే గోళ్లను చిన్నగా శుభ్రంగా కత్తిరించుకోవాలి.

**వస్త్రధారణ ఇలా..:** వదులుగా ఉండే దుస్తులను ధరించాలి. స్పాండెక్స్ లేదా నైలాన్ వంటి సింథటిక్ ఫ్యాబ్రిక్‌లను ధరించకూడదు. ఈ బట్టలు శరీరానికి గాలిని తగలనివ్వవు. శరీరంపై వేడి, తేమను పట్టిఉంచుతాయి. కాబట్టి వదులైన దుస్తులే వేసుకోవాలి.

**చర్మాన్ని పొడిగా ఉంచండి..:** ఫంగల్ ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండాలంటే నివాస స్థలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అలాగే గాలిలో తేమను తగ్గించడానికి, శిలీంధ్రాల పెరుగుదలను అరికట్టడానికి ఇంటిలోని అన్ని ప్రాంతాలకు ధారాళంగా గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి.

**ప్రత్యేక టవల్ ఉపయోగించండి..:** తువ్వాలు లేదా దుస్తులు వంటి వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోకూడదు. ఇప్పటికే ఫంగల్ ఇన్ఫెక్షన్ సంకేతాలను చూపుతున్నట్లయితే ఇంకా జాగ్రత్త పడాలి. అలాగే లాకర్ రూమ్‌లు లేదా పబ్లిక్ పూల్స్ వంటి బహిరంగ ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవకూడదు. ఈ ప్రదేశాల్లో తరచుగా తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది శిలీంధ్రాల సంతానోత్పత్తికి కారణమవుతుంది.

**తగిన చికిత్స తీసుకోవాలి:** ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఫంగల్ ఇన్ఫెక్షన్‌కు గురైతే.. తగిన చికిత్స తీసుకోవడం ముఖ్యం. తేలికపాటి ఫంగల్ ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి ఓవర్-ది-కౌంటర్ యాంటీ ఫంగల్ క్రీమ్‌లు లేదా స్ప్రేలను ఉపయోగించవచ్చు. తీవ్రమైన ఇన్ఫెక్షన్ బారిన పడితే మాత్రం వైద్యుడిని సంప్రదించాలి.



# జర్నలిస్ట్ వనం భాస్కర్‌కు ఘన నివాళి అర్పించిన జర్నలిస్టులు..



**సాయి..ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ మృతదేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వనం భాస్కర్ కుటుంబానికి ప్రెస్ క్లబ్ నుండి 25,000/- రూపాయలు సాయం అందించారు. ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న సమయంలో కూడా ఆ కుటుంబానికి క్లబ్ నుండి 20వేల ఆర్థిక సాయం అందిం చడం జరిగింది.భాస్కర్ మృతి దురదృష్టకరమని,వారి కుటుం బానికి అండగా ఉంటామని చెప్పారు. నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (హెచ్)143 వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొరుకొప్పుల నరేందర్, టి యు డబ్ల్యూ జే - ఐజేయు వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యులు ఎండీ నయీంపాషా, కమటం వేణు గోపాల్, సీనియర్ జర్నలిస్టులు దాసరి శ్రీనివాస్,అడుప మహే ష్, జన్ను స్వామి,కందుల శ్రీధర్, పెరుమాండ్ల మధు, బండి రవి, మోహన్, చిన బాబు,నీలం శివ, ఉమాశంకర్, పాషా, అక్రం, రాజేశ్, శ్యాం, గంగరాజు, కృష్ణాకర్, సాయి,తదితరులు ఉన్నారు.

# మెట్‌పల్లి పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడించడమే లక్ష్యం

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోఘనంగా వనమహోత్సవం లో భాగంగా శుక్రవారం నేషనల్ హైవే డివైడర్లల మధ్యలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ వనమహోత్సవం కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణంలోని నేషనల్ హైవే డివైడర్లల మధ్యలో 400హౌహౌమొక్కలు మరియు ఉర్దూ మీడియం హై స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్హౌహౌమైలారపు లింబాద్రిహౌహౌమున్సిపల్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ గౌడ్హౌహౌవిచ్చేసి మొక్కలను నాటారుహౌహౌఈ సందర్భంగా వారు మాట్లాడుతూహౌహౌప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని




సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్హౌహౌబొడ్ల ఆనంద్హౌహౌబత్తుల నరేష్ అరిగెల అనూషహౌహౌనాయకులు అరిగెల రాకేష్హౌహౌసానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్హౌహౌఇంజనీర్ విష్ణు ముజీబ్ పాల్గొన్నారు.

# మంథని శ్రీ శిశుమందిర్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నమామి భారతం.. వందేమాతరం గేయాలపన



**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని పట్టణంలో విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నమామి భారతం.. వందేమాతరం గేయాలపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. శుక్రవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆధ్వర్యంలో కాకతీయ పాఠశాల, అలోక్ పబ్లిక్ స్కూల్, కృష్ణవేణి పాఠశాలల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులతో పాటు మంథని పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూర్తి వందేమాతరం గేయాన్ని ఆలపించారు.

దేశభక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులకు , పాఠశాలల యాజమాన్యాలకు , ఉపాధ్యాయులకు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాడిశెట్టి సురేందర్, సమితి కార్యదర్శి కనుకుట్ల స్వామి, కమిటీ సభ్యులు కొమురవెల్లి కిరణ్, రావుల సతీష్, కొత్త శ్రీనివాస్, పూర్వ ఆచార్యులు కొమురవెల్లి హరీష్, మాతృ మండలి సభ్యురాలు భూపతి రత్నాంజలి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాంపల్లి సంధ్య, మాతాజీలు ,పోషకులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత..

## మాజీ సెక్రటరీ మామిడాల అశోక్ కుమార్ మృతికి సంతాపం

## సర్వ సభ్య సమావేశంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్




**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.,మంథని కార్యాలయంలో 89 సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, రైతులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి వివిధ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన సహకారం అందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి చెందితే సభ్యులు, రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఉంటుందని, అందుకు పాలకవర్గం, సిబ్బంది, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ద్వారా గత రబీ సీజన్ లో ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 36 కేంద్రాలు నిర్వహించి 5,05,585 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలిచామని అన్నారు. అంతే కాకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్, సహకార అధికారి సహకారం తో గుంజపడుగు శివారు లో రూ.3.40 కోట్లతో పిఎం కుసుమ్ ద్వారా సౌర విద్యుత్ ను ప్రోత్సహించేందుకు సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు.

తద్వారా సంఘానికి రూ.51 లక్షల ఆదాయం సమకూరనుందని అన్నారు. ఈ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గోనె సంచుల సమస్య రాకుండా తగు చర్యలు చేపడుతున్నామని, ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లల కు తరించేలా తగు పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పూర్తి జవాబుదారి తనంగా వ్యవహరిస్తామని, రైతుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడుతామని అన్నారు. గత సీజన్ లో జరిగిన ఇబ్బందులు మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతుల కు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్ళు చేపడుతున్నామని అన్నారు. టీజీఈఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచే మాట్లాడుతూ స్వాతంత్ర్య, సహకార ఉద్యమ కాలంలో కొంత మంది వ్యక్తులు తమ ఆస్తులు, డబ్బులు దారాదత్తం చేసి సంస్థలను కాపాడుకున్నారని అన్నారు.

ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి-మొండయ్య, ఉడుత మాధవి -- పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటపల్లి పోచయ్య, సంగెం సరోజన-గట్టయ్య, న్యాతరి లతా-శ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య-భానేష్, జాడి రామస్వామి, మాజీ ఎంపిపి కొండ శంకర్, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, నాయకులు బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, తిరుపతి, సబ్బని సంతోష్, పెద్ద సంఖ్యలో సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు వృద్ధులకు ఆరోగ్యాన్నే కాక.. మనో ధైర్యాన్ని అందిస్తాయి : డాక్టర్ అనితా రెడ్డి




**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో**

వృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకుని స్త్రీ శిశు సంక్షేమం, వృద్ధుల మరియు దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు కే. యు పక్కన గల లార్డ్ వృద్ధ ఆశ్రమములో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ , అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కడిపికొండ డాక్టర్లు విచ్చేసి ఉచిత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు..

ఉచితముగా మందులు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ ఉచిత వైద్య శిబిరాలు వృద్ధులకు ఆరోగ్యాన్నే కాక చాలా మనోధైర్యము అంది స్తాయని ఎవరు లేని ఆశ్రమము లోని వృద్ధులకు తమ ఆరోగ్యం గురించి పట్టించుకునే వారు ఉన్నారన్న ఆనందం సంతృప్తి వారి కళ్ళలో కనిపించిందని అన్నారు, ప్రతి ఒక్కరూ వృద్ధు ల పట్ల బాధ్యతతో ప్రేమ గౌరవం చూపించాలని, ఏ ఇబ్బంది కలిగినా ట్రిబ్యునల్ కోర్టును సంప్రదించవచ్చని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు, వృద్ధులకు అన్ని రకాలుగా అందరూ అండగా నిలబడ టమే నిజమైన వృద్ధుల వారోత్సవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, లార్డ్ వృద్ధ ఆశ్రమ నిర్వహకులు నాగరాని నరేష్, డాక్టర్లు బానోతు సంతోష్, కంటి డాక్టర్ ప్రతాపగిరి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రావు, సమ్మి రెడ్డి, ఏ న్ ఎం సబితా రాణి, సరోజ, ఆశ వర్కర్ మరియ, మమత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు..



**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీ యూడబ్ల్యూ జే ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారము ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మెట్ పల్లిహౌహౌప్రెస్ క్లబ్ సభ్యులు విచ్చేసిన తోటి పాత్రికేయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీనివాస్ రావును ఘనంగా సత్కరించి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. పాత్రికేయ వృత్తిలో నిత్యం ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూహౌహౌజర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న శ్రీనివాస్ రావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలనిహౌహౌభవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అఫ్రోజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా బాసెట్టి హరీష్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పింజరి శివ కుమార్ పుంద్ర శశికాంత్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బొల్లం రాజు మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ శశి కుమారు అమ్ముల ప్రవీణ్ సమీర్ అలీహౌహౌతెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# హర్ ఘర్ జల్ - ప్రతి ఇంటికి కుళాయి నీరు.. కల సాకారమవుతోంది..

**యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ నరహరి సునీల్ ఆధ్వర్యంలో (ఆర్డబ్ల్యూఎస్) బి ధనరాజ్ హర్ ఘర్ జెల్ లెటర్ ఇచ్చి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జల్ జీవన్ మిషన్ - హర్ ఘర్ జల్ పథకం దేశంలో తాగునీటి విప్లవానికి నాంది పలికింది. ఈ పథకం పురోగతిపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మొదట 2024 నాటికి పూర్తి చేయాలనుకున్న లక్ష్యాన్ని ఇప్పుడు డిసెంబర్ 2028 వరకు పొడిగించింది దీనికోసం మొత్తం బడ్జెట్ ను రూ. 8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్రం వాటా రూ. 3.59 లక్షల కోట్లు 2019 లో దేశంలో 19.36 కోట్ల గ్రామీణ కుటుంబాల్లో కేవలం 3.23 కోట్ల ఇళ్లకే నల్లా కనెక్షన్ ఉండేది. ఇప్పుడు 12.56 కోట్ల కొత్త కనెక్షన్లు ఇచ్చారు. మొత్తం 15.80 కోట్ల ఇళ్లకు నీరు చేరింది ఈ పథకం వల్ల దాదాపు 9 కోట్ల మంది మహిళలకు బిందెడు నీటి కోసం కిలోమీటర్లు నడిచే కష్టం తప్పింది. పిల్లల్లో నీటి వల్ల వచ్చే వ్యాధులు కూడా తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇప్పుడు ప్రభుత్వం కేవలం పైపులు వేయడం కాదు, నీరు సరిగ్గా వస్తుందా లేదా అని చూడటంపై దృష్టి పెడుతోంది. దీని కోసం కొత్త టెక్నాలజీ తెచ్చారు.నీటి మూలం నుండి ఇంటి కుళాయి వరకు మొత్తం వ్యవస్థను డిజిటల్ మ్యాప్ లో చూపించే ప్లాట్ ఫాం గ్రామ పంచాయతీయే పనులు పూర్తయ్యాయని సర్టిఫై చేస్తేనే ఆ గ్రామాన్ని 'హర్ ఘర్ జల్' గ్రామంగా ప్రకటిస్తారు.ప్రతి ఏడాది గ్రామస్తులే



నీటి వ్యవస్థను పరిశీలించి, మరమ్మతులు చేసుకునే పండుగ ఈ మిషన్ లో తెలంగాణ టాప్ లో ఉంది. మిషన్ భగీరథ అండతో తెలంగాణలో 98% కి పైగా గ్రామీణ ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. గోవా 100% సాధించి దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలిస్తే, తెలంగాణ, హర్యానా, పంజాబ్ లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి అవినీతి ఆరోపణలు, కొన్ని చోట్ల నాణ్యత లోపాల నేపథ్యంలో కేంద్రం 100 బృందాలతో తనిఖీలు చేసి, ఇప్పుడు సంస్కరణలతో కూడిన (యం ఒ యు) లు రాష్ట్రాలతో కుదుర్చుకుంటోంది. నిబంధనలు పాటించిన 12 రాష్ట్రాలకు ఇప్పటికే నిధులు విడుదలయ్యాయి.ఒకప్పుడు బిందెడు నీటికి బారులు... ఇప్పుడు ఇంటి ముంగిట్లోనే స్వచ్ఛమైన నీరు. ఇదే హర్ ఘర్ జల్ తెచ్చిన మార్పు. ఈ కార్యక్రమంలో (ఆర్ డబ్ల్యు ఎస్) బి, ధనరాజ్ ,గ్రామ సర్పంచ్ నరహరి సునీల్, పంచాయతీ సెక్రటరీ క్యా కప్పు, కారోబార్ కిరణ్, అశోక్ పటేల్, నాగనాథ్ పటేల్, వార్డు మెంబర్ వై శ్రీను, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని డిగ్రీ కళాశాల తరలింపు చారిత్రక తప్పిదం

## 46 ఏళ్ల చరిత్రను కాలరాస్తే ప్రజా ఉద్యమం తప్పదు

## మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి

**లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని**

మంథని ప్రాంత విద్యా కిరీటమైన 46 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తరలించాలని చూడటం పాలకుల చారిత్రక తప్పిదమని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాల తరలింపు నిర్ణయం మంథని విద్యా రంగానికి ప్రభుత్వం వేస్తున్న తప్పిదమని ఆయన నిప్పులు చెరిగారు.

రక్తం ధారపోసి సాధించుకున్న ఆస్తి.. ఈ కళాశాల ఏ ఒక్కరి భిక్షతోనో రాలేదని, విద్యార్థి లోకం రక్తం ధారపోసి సాధించుకున్న ప్రజా ఆస్తి అని గుర్తుచేశారు. 1979లో మొదలైన ఉద్యమం రెండేళ్లపాటు సాగి, 100 రోజుల రిలే నిరాహార దీక్షల అనంతరం తాను ఆమరణ నిరాహార దీక్ష త్యాగాల పునాదులపై 1981 నవంబర్ 16న ఈ కళాశాల ఏర్పాటైందన్నారు. ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని 2012లో మల్లెపల్లి శివారులో స్వంత స్థలంలో సొంత భవనం సమకూర్చుకుందని, న్యాక్' నుంచి బి గ్రేడ్ సాధించి వేలాది మంది నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు బాటలు వేసిందన్నారు.




స్వంత ఆస్తిని ఎవరి కోసం వదిలేస్తున్నారు.. సకల సౌకర్యాలు, విశాలమైన క్యాంపస్ ఉన్న కళాశాలను ఇక్కడి నుంచి తరలించాల్సిన అగత్యం ప్రభుత్వానికి ఎందుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయో బయటపెట్టాలని నిలదీశారు. ప్రస్తుత సువిశాల క్యాంపస్‌ను ఖాళీ చేస్తే, ఆ ప్రాంగణం అసాంఘిక కార్యకలాపాలకు, సంఘవిద్రోహ శక్తులకు అడ్డాగా మారే ప్రమాదముందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com